అప్పులబాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య

ఆత్మహత్య చేసుకున్న ఆనందరెడ్డి

మదనపల్లె అర్బన్: అప్పులబాధ తాళలేక చేనేత కార్మికుడు సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. ములకలచెరువు మండలం, బలకవారిపల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు బి.ఎన్.ఆనందరెడ్డి(37) జీవనఉపాధి కోసం నాలుగేళ్ల క్రితం మదనపల్లిలోని అయోధ్య నగరంలో ఉంటూ కూలి మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈ నేపథ్యంలో కుటుంబ అవసరాలకు రూ.3 లక్షల దాకా అప్పులు చేశాడు. అప్పు ఇచ్చిన రుణదాతల నుండి ఒత్తిడి పెరుగుతుండడంతో తీవ్ర మనస్తాపం చెంది ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పని నుండి ఇంటికి వచ్చిన భార్య సుభాషిని ఇంటి తలుపులు వేసి ఉండడం, ఎంతసేపు పిలిచినా పలకకపోవడంతో చుట్టుపక్కల వారి సహాయంతో పోలీసులకు సమాచారం అందించి పోలీసుల సమక్షంలో తలుపులు తెరిచిచూడగా ఉరికి వేలాడుతూ కనిపించడంతో మృతదేహాన్ని కిందకి దింపి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వంటింట్లో గ్యాస్ సెగలు

బిజెపి సర్కార్ ఎనిమిదేళ్ల పాలనలో
రూ.800 బాదుడు
16 దఫాలుగా రూ.25 నుంచి రూ.100 పెంపు
జిల్లాపై రూ.64 కోట్లకుపైగా భారం

కేంద్రంలోని బిజెపి సర్కారు వంటింటి మహిళల మనీ ప్యాకెట్లకు చిల్లు పెడుతోంది. 2014 నుంచి నేటి వరకు ఎనిమిదేళ్ల వ్యవధిలో సుమారు 16 నుంచి 23 దఫాలకుపైగా గ్యాస్ ధరలను పెంపు రూపంలో కాజేసింది. 2014 యుపిఎ హయాంలో గ్యాస్ సిలిండర్ రూ.400 ఉండగా, కేంద్రంలోని బిజెపి సర్కారు హయాంలో ఎనిమిదేళ్లలో రూ.800 పెంచేసింది. గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 చేరుకుంది. ఉమ్మడి కడప జిల్లాపై దఫాకు సుమారు రూ.4 కోట్ల చొప్పున ఎనిమిదేళ్లకు రూ.64 కోట్లకు పైగా భారపడింది. గ్రామీణ మహిళలు గ్యాస్‌ను వదిలి కట్టెల పొయ్యికి మారుతున్నారు. దేశంలో కీలక రాష్ట్రాల్లో ఎన్నికలు ఉంటే గ్యాస్ ధరల పెంపు జోలికి వెళ్లదు. సమీప భవిష్యత్‌లో ఎన్నికలు లేకపోతే గ్యాస్ ధరల పెంపునకు అడ్డూ అదుపు లేకుండా పోతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి ప్రజావ్యతిరేక వినాశకర విధానాలను తిప్పికొట్టాలంటూ ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు మోడీని గద్దె దింపండి.. దేశాన్ని కాపాడండి అనే నినాదంతో వామపక్షాలు చేపట్టిన ప్రచార భేరీని ఆదరించి ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/యంత్రాంగం

ఉమ్మడి కడప జిల్లాలో 8,12,013 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. జిల్లాలోని మూడు గ్యాస్ ఏజెన్సీలు నెలకు 8 లక్షల సిలిండర్లను సరఫరా చేస్తున్నట్లు అంచనా. ఇండేన్ ఏజెన్సీ నాలుగు లక్షలు, హెచ్‌పిసిఎల్ 2.64 లక్షలు, బిపిసిఎల్ 1.26 లక్షల సిలిండర్లను సరఫరా చేస్తున్నాయి. రోజుకు సగటున 28 వేల సిలిండర్ల చొప్పున నెలకు ఎనిమిది లక్షల సిలిండర్లు వినియోగమవుతున్నట్లు తెలుస్తోంది. 2014 యుపిఎ హయాంలో సిలిండర్ రూ.400 లభించేది. యుపిఎ అనంతరం వచ్చిన ఎన్‌డిఎలో బిజెపి సర్కారు హయాంలో 16 సార్లు గ్యాస్ ధరలను పెంచిన ఘనతను మూటగట్టుకుంది. ప్రతిదఫా రూ.50 నుంచి రూ.100 చొప్పున పెంచుకుంటూ పోతోంది. 2022 జులై ఐదున, 2023 మార్చి ఒకటిన సిలిండర్‌కు రూ.50 చొప్పున పెంచిన సంగతి తెలిసిందే. ఎనిమిదేళ్లలో రూ.64 కోట్ల మేరకు భారం పడింది. 2022 మార్చి, మే ఏడు, జులై ఏడు, 2023 మార్చి నెల నాటికి నాలుగు దఫాలకుపైగా పెంచింది. వరుస ధరల పెరుగుదల ఆయిల్ కంపెనీలకు లాభాల పంటను పండిస్తోంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం పేరుతో గ్యాస్ ధరలను పెంచుకుంటూ పోతుండడం ఆందోళన కలిగిస్తోంది. రష్యాపై పాశ్చాత్యదేశాలు ఆర్థిక ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఇండియాకు తగ్గింపు ధరలతో గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులను రష్యా విక్రయిస్తున్నప్పటికీ సామాన్యులకు గ్యాస్ ధరలను తగ్గించకపోవడం గమనార్హం. గతేడాది సిలిండర్‌కు రూ.1050 చొప్పున సిలిండర్‌ను చెల్లించాల్సి వచ్చేది. 2023 మార్చి ఒకటిన పెంచిన ధరల పెంపుదలతో రూ.1,155 చేరుకుంది. కేంద్రంలోని బిజెపి సర్కారు వరుస క్రమంలో గ్యాస్ ధరలను పెంచుకుంటూ పోతున్న నేపథ్యంలో గ్రామీణ గృహిణులు కట్టెల పొయ్యికి మరలిపోతున్న వైనం కనిపిస్తోంది. గతంలో గ్యాస్ సబ్సిడీని కస్టమర్ల ఖాతాల్లో జమ చేసిన సంగతి తెలిసిందే. కస్టమర్ల ఖాతాల్లో సబ్సిడీ జమ చేయడం లేదనే వాదన వినిపిస్తోంది. ఒకవైపు సబ్సిడీని వినియోగదారుల ఖాతాల్లో జమ చేయకపోవడం, మరో వైపు ఉన్నఫళంగా గ్యాస్ ధరలను అమాంతంగా పెంచడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపుదల కారణంగా ఒక వైపు నిత్యావసరాలు, కూరగాయల ధరలు మండుతుండగా, మరో వైపు గ్యాస్ ధరల పెంపు రూపంలో మహిళల మనీ ప్యాకెట్లను ఖాళీ చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి వినాశకర విధానాల వేగాన్ని నిలవరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గుదిబండగా మారింది

నిత్యవసర ధరలతో పాటు అంతకంటే వేగంగా గ్యాస్ ధర ఆకాశానికి నిచ్చెన వేస్తోంది. దీంతో మళ్లీ మనం కొన్ని దశాబ్దలు వెనక్కి వెళ్లి కట్టెల పొయ్యితో వంట చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. గ్యాస్ సబ్సిడీ కూడా కేంద్రం ప్రభుత్వం ఎత్తివేసింది. రోజువారి తగ్గిన నేపథ్యంలో నిత్యావసర, గ్యాస్, పెట్రోల్ ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. దీని వల్ల సామాన్యులు జీవించలేని స్థితికి వచ్చేశారు.

- డి.ఆర్.మధురవాణి, గృహిణి, మదనపల్లె.

క్రమంగా పెంచుతున్నారు

గ్యాస్ ధర క్రమంగా పెంచుతున్నారు. గతంలోరూ. 4వందల వరకు సబ్సిడీ అకౌంట్‌లో జమ చేసేవారు. ప్రస్తుతం సబ్సిడీ లేదు. సిలిండర్ ధర రూ. 1150, డెలివరీ ఛార్జీ రూ. 40తో కలిపి రూ. 1200 వసూలు చేస్తు న్నారు. గ్యాస్ ధర అమాంతంగా పెరిగి పోవడంతో కొనలేని స్థితికి చేరుకున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సామాన్య మధ్య తగతి ప్రజలకు గ్యాస్ ధర భారంగా మారింది. ప్రభుత్వం గ్యాస్ ధరలను తగ్గించాలి.

ఐశ్వర్య, గృహిణి, చాపాడు.

ఆర్థిక భారం అధికమైంది

గ్యాస్ ధర పెరిగి పోవడంతో కుటుంబంపై ఆర్థిక భారం ఎక్కువగా పడింది. గ్యాస్ పై సబ్సిడీలు ఇవ్వక పోవడంతో దాదాపు రూ.1200 పెట్టాల్సి వస్తుంది. ఇతర పథకాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీపై దృష్టి పెట్టక పోవడం దురదృష్టకరం. నెలకు ఒక గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వస్తుండడంతో చాలా ఇబ్బందిగా ఉంది. గ్యాస్ ధర తగ్గించి సబ్సిడీని వినియోగదారుల ఖాతాలో వేయాలి.

- లక్ష్మీదేవి, గృహిణి, వేంపల్లె

సామాన్యులు కొనే పరిస్థితిలో లేరు

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అమాంతంగా పెంచేశారు. ప్రస్తుతం రూ. 1200 పెట్టి గ్యాస్‌ను కొను గోలు చేయాలంటే ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉన్న సబ్సిడీని కూడా ఎత్తేశారు. గ్యాస్ ధరకు ఇలా పెంచుకుంటూ పోతే భవిష్యత్‌లో కట్టెల పొయ్యి పెట్టుకుని వండు కోవాల్సిన పరిస్థితి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్‌ను ధరను తగ్గించి సామాన్యులను ఆదుకోవాలి.

- ఝాన్సీ లక్ష్మి, కె.రామాపురం, రాయచోటి.

వంద శాతం లక్ష్యాలు సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల లక్ష్యాలను వంద శాతం సాధించాలని కలెక్టర్ గిరీష మండల, డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వివిధ ప్రభుత్వ పథకాల అమలు, వాటి లక్ష్య సాధనపై మండల అధికారులు, ఆర్డీఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో భాగంగా లక్ష్యం మేరకు హద్దు రాళ్లు పాతడంలో తహశీల్దార్లు కచ్చితంగా ప్రగతి సాధించాలన్నారు. రాయచోటి, తంబళ్లపల్లె, పెద్దమండ్యం, లక్కిరెడ్డిపల్లి మండలాలు ప్రగతిలో వెనకబడి ఉన్నాయని, వచ్చే వారంలోగా లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను అసైన్‌మెంట్ చేయడంలో నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. ఆర్‌డిఒ కూడా ఈ పనిని తగు విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. గృహ నిర్మాణాల్లో గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, పీలేరు, కె.వి.పల్లి, రాజంపేట మండలాలు ప్రగతిలో వెనుకబడి ఉన్నాయన్నారు. ప్రతి వారం లక్ష్యాలను నిర్దేశించామని, తదుపరి వారానికి తప్పనిసరిగా 10 శాతం ప్రగతి ఉండాలన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ సత్యనారాయణ, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్, రాయచోటి, మదనపల్లి ఆర్‌డిఒలు రంగస్వామి, మురళి, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

కోవిడ్‌పై అప్రమత్తంగా ఉండండి

- డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్

ప్రజాశక్తి-కలికిరి

కోవిడ్‌పై మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న వైద్యులు

కోవిడ్‌పై వైద్య ఆరోగ్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు మళ్లీ విజృంభిస్తుండటంతో ముందస్తు చర్యలలో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో కోవిడ్ మాక్ డ్రిల్ల్ నిర్వహించారు. గడచిన వారం రోజులుగా దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుచున్న దరిమిళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఎపివివిపి ప్రభుత్వ ఆస్పత్రుల్లో కోవిడ్ మాక్ డ్రిల్ నిర్వహించారు. కోవిడ్ కేసులు నమోదైతే ఎలా స్పందించాలి, ముందస్తు ప్రణాళికలు, డాక్టర్‌లు, నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్లు, నాల్గవ తరగతి సిబ్బంది మొదలైన సిబ్బంది సరిపడా చెక్ లిస్ట్ ప్రకారం ఉన్నారా, బెడ్స్ ఎన్ని అందుబాటులో ఉన్నాయి, ఆక్సిజన్ కాంసెంట్రాటర్స్ అందుబాటులో ఉన్నాయా, ఉంటే పని చేస్తున్నాయా, ఆక్సీజన్ సిలెండర్స్ స్టాక్ ఉన్నాయా, పిపిఇ కిట్స్, ఎన్-95 మాస్కులు, గ్లోవ్స్, ర్యాపిడ్ కిట్స్, ఆర్‌టిపిసిఆర్ కిట్స్, అత్యవసర మందులు, అంబులెన్స్‌లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ఇన్వెర్టర్స్ కండిషన్స్ మొదలైన వివరాలు ప్రోటోకాల్ ప్రకారం తనిఖీ చేసి నివేదిక ప్రభుత్వానికి పంపామని డాక్టర్ లోకవర్ధన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, సిహెచ్‌సి వైద్యులు సిమ్రాన్, మహేజాబిన్ తాజ్, హెడ్ నర్స్, రేడియో గ్రాఫెర్ రమణ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లపై నిర్లక్ష్యం తగదు : సిపిఎం

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాయచోటి మున్సిపాలిటీలో ఇష్టారాజ్యంగా అక్రమంగా వెలసిన హోర్డింగ్, పెక్లిక్సీలు, బడా బ్యానర్లకు ప్రచార పన్ను వసూళ్లు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల ఎ.రామాంజులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీకి ప్రభుత్వ సంస్థలు, ప్రయివేట్ వ్యక్తుల నుంచి కొన్ని రకాల మొండి బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాబట్టాల్సినవి వసూలు చేయకుండా ప్రజలపై ఆస్తిపైనా, ఖాళీ జాగాలపైనా వసూలు చేసి సామాన్యులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా రాజకీయ, రాజకీయేతర పార్టీల స్వచ్ఛంధ సంస్థలు, బడాబాబుల హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు వెలుస్తున్నాయని పేర్కొన్నారు. మున్సిపాల్టీ అనుమతులు లేకున్నా ఎక్కడ పడితే అక్కడ పెడుతున్నారని పేర్కొన్నారు. పైగా పైగా నామమాత్రంగా ఫీజు చెల్లించి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలున్నాయని చెప్పారు. మున్సిపాల్టీ ఆదాయానికి గండి పడుతుందని, వీటి వసూళ్లపై అధికారులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటాద్రి అమీన్ పీరా, మాధవయ్య రెడ్డెయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

14 నుంచి సిపిఎం, సిపిఐ ప్రచార భేరి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, అభివృద్ధి వినాశకర, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు పి.శ్రీనివాసులు, పి.ఎల్.నరసింహులు తెలిపారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మోదానీ త్రయం చేస్తున్న దోపిడీ, దుర్మార్గాలు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం, ప్రజల ఆస్తులు, సహజ వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టడంపై ప్రజలకు వివరించేందుకు ఉమ్మడిగా రాజకీయ ప్రచారభేరి నిర్వహిస్తామన్నారు. పాదయాత్రలు, జీపుయాత్రలు, సభలు నిర్వహించడంతోపాటు వార్డుల్లో, గ్రామాల్లో ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడంతోపాటు కేంద్రం మోపుతున్న భారాలను వివరిస్తామని తెలిపారు. రాష్ట్రంలోనూ అదానీకి పోర్టులు, రోడ్లు, రైల్వే, మైనింగ్ అప్పగించేందుకు సిఎం జగన్ తాపత్రయపడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి బిజెపి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వబోమని కేంద్రం చెబుతోందని ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వాదులు, వామపక్షాలు, అన్యాయాన్ని ప్రశ్నించేవారందరూ ఉమ్మడిగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఎం, సిపిఐ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

నేడు జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలు

రాయచోటి : మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి వేడుకలను పండుగ వాతావరణంలో మంగళవారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ గిరీష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో ఉదయం 10 గంటలకు వేడుకలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, బిసి సంఘ నాయకులు, జిల్లా అధి కారులు, అనధికారులు, ప్రజలు అందరూ తప్పకుండా హాజరు కావాలన్నారు.

స్పందన ఫిర్యాదులను పరిష్కరించండి

మదనపల్లె అర్బన్: స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకోవాలని పురపాలిక కమిషనర్ కె.ప్రమీల తెలిపారు. సోమవారం పురపాలిక కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ప్రజలు తీసుకొచ్చిన అర్జీలను తీసుకున్నారు. మొత్తం ఆరు సమస్యలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం అన్ని శాఖాధిపతులు పాల్గొన్నారు.

ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన అర్జీల పరిష్కరించాలని కలెక్టర్ గిరీషా పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి విజ్ఞప్తులను డిఆర్‌ఒ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చేయాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి పారదర్శకంగా విచారించి పరిష్కరించాలన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో ఉండరాదన్నారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీలను అధికారులకు అందజేశారు . కార్యక్రమంలో జిల్లా శాఖ అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

చంద్రబాబుతో షాజహాన్‌బాషా

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సోమ వారం విజయవాడలోని టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 45 వేల మంది ముస్లిం మైనారిటీలకు షాదీ ముబారక్ ఇచ్చారన్నారు. మసీదుల మరమ్మతులకు రూ.100 కోట్లు, కొత్త మసీదులను నిర్మించుకోవడానికి నిధులు అందించారని గుర్తు చేశారు. 95 శాతం ముస్లిం మైనారిటీల ఓట్లతో గెలుపొందిన వైసిపి వంద శాతం మైనార్టీలు మోసం చేసిందన్నారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి నేడు ముస్లిం మైనారిటీలను ఏవిధంగా ఆదుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆగిపోయిన ముస్లిం మైనారిటీ పథకాలన్నీ తిరిగి యధావిధిగా అమలు చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కబళిస్తున్న ప్లాస్టిక్ భూతం

- విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్ల వినియోగం
- నిషేధ చర్యలు అంతంతమాత్రమే
- అవగాహన కల్పనలో అధికారులు విఫలం

అమలులో ఉన్న ప్లాస్టిక్ నిషేధం పట్ల అధికారుల చిత్తశుద్ధి కరువైంది. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ విచ్చలవిడిగా అధికమైంది. ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తామని అధికారులు చెబుతున్నా, ఆ విధమైన చర్యలు ఎక్కడా కన్పించడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. అన్నమయ్య జిల్లాలో మున్సిపల్, పట్టణ, గ్రామాల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. వీటి వాడకం, విక్రయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించినప్పటికీ మార్కెట్లో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి.

పట్టణంలోని ఓ ప్రాంతంలో విచ్చలవిడిగా పడేసిన ప్లాస్టిక్ కవర్లు

ప్రజాశక్తి - రాయచోటి

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నట్లా, లేనట్లా అనే పరిస్థితి ఏర్పడింది. జిల్లావ్యాప్తంగా రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు, పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాలు, మండలాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఎటు చూసినా ప్లాస్టిక్ కవర్లతో కూడిన చెత్త దిబ్బలు దర్శనమిస్తున్నాయి. ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నా అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో ప్లాస్టిక్ వినియోగం అధికమైంది. ప్లాస్టిక్ నిషేధం పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలు జిల్లాలో ఎక్కడా కనిపించడం లేదు. వినియోగం పర్యావరణానికి ముప్పు అని తెలిసినా వాడకం ఏమాత్రమూ తగ్గడం లేదు. పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం ప్లాస్టిక్ 50 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న కవర్లు వినియోగించకూడదనే నిబంధనలున్నాయి. పట్టణంలోని బట్టల షాపులు, చికెన్, మటన్ షాపులు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, నిత్యావసర వస్తువులలో ప్లాస్టిక్ కవర్లను విచ్చలవిడిగా వాడుతున్నారు. ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ పెరిగి పోవడం వల్ల బహిరంగ ప్రదేశాలలో వినియోగించిన ప్లాస్టిక్ కవర్లు పడేయటం, అవి ఏళ్లు గడిచినా కుళ్లిపోయి చెత్త చెత్త దెబ్బలుగానే దర్శనమిస్తున్నాయి. ఈ విషయంలో సంబంధిత అధికారులు చేతులెత్తేసినట్లే కనిపిస్తోంది. వినియోగదారులు, వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తూనే ఉన్నారు. గతంలో ప్లాస్టిక్ కవర్ల వాడకంపై దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేసి, జరిమానాలు విధించేశారు. రాను రానూ సంబంధిత అధికారుల తనిఖీలు నామమాత్రంగా మారాయి. ప్రస్తుతం మార్కెట్లో అన్ని రకాల ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో ఉన్నాయి. ప్లాస్టిక్ నిషేధం అమలు కనుమరుగైపోతోంది. వర్షాకాలంలో అయితే పట్టణాలలో, గ్రామాలలో వర్షపు నీరు, మురుగునీరు కాలువలు, చెత్తకుండీలు, ఇతర బహిరంగ ప్రదేశాలు, రోడ్డుకు ఇరువైపులా దిబ్బలుగా దర్శనమిచ్చేవి. ప్లాస్టిక్ కవర్లు భూమిలో కాని, నీటిలో కాని కలిసి కుళ్లిపోవడానికి అవకాశం లేదు. దీనికి తోడు రసాయనాలతో కూడిన ప్లాస్టిక్ కలిసి ఉండడం వల్ల కేన్సర్ బారిన పడే ప్రమాదముందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. వ్యవసాయ భూముల్లో ప్లాస్టిక్ వేస్తే పంటల దిగుబడి కూడా తగ్గిపోవడం, పంటలు చీడ పీడలకు గురికావడం జరుగుతుంది. ఇప్పటికైనా ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్థాల గురించి సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధంపై గ్రామ స్థాయి నుంచి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. 50 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించామని, ఎల్‌టిసి శిక్షణ సమయంలో తాము ప్లాస్టిక్ కాలుష్యం వల్ల నష్టాలపై వివరిస్తున్నాం. మార్కెట్‌కు వెళ్లే సమయంలో ప్రజలందరూ క్లాత్(జనపనార) బ్యాగులను తీసుకెళ్లాలని చెపుతున్నాం. గ్రామాలలోని కిరాణా దుకాణాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఉపయోగించరాదని హెచ్చరిస్తున్నాం. ప్లాస్టిక్ కాలుష్యం గురించి పాఠశాల విద్యార్థులకు, స్వయం సహాయక సంఘాల మహిళలకు విస్తృత శ్రేణి అవగాహన అవగాహన కల్పిస్తున్నాం. నిబంధనలు పాటించని దుకాణాలపై జరిమానాలు విధిస్తున్నాం. అన్నమయ్య జిల్లాను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం.

- మిద్దింటి ధనలక్ష్మి, డిపిఒ, రాయచోటి.

మాల మహానాడు నాయకులతో జగన్‌మోహన్ రాజు

'చమర్తి'ని కలిసిన మాల మహానాడు నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజును సోమవారం మాల మహానాడు నాయకులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపికి మాల మహానాడు అండగా నిలవాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు గెలుపుకు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో మాల మహానాడు సంఘ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవరావు, జిల్లా సహాధ్యక్షుడు పల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిశెట్టి సుధాకర్, మండల ఉపాధ్యక్షులు పందికళ్ళ జయరామ్, నాయకులు హరిబాబు పాల్గొన్నారు.

చిన్నారులకు భోజన వసతి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక భవిత కేంద్రంలోని దివ్యాంగ పిల్లలకు బికెన్ సెంటర్ నిర్వాహకులు కాలేషా, పీర్ బాషా కుటుంబసభ్యులు సోమవారం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని ఎంతో పవిత్రంగా జరుపుకుంటామన్నారు. ఈ పర్వదినాన్ని ముస్లిం, హిందువులు సోదరభావంతో జరుపుకోవడం మతసామరస్యానికి నిదర్శనమన్నారు. ఇందులో భాగంగా భవిత కేంద్రంలో చిన్నారులకు భోజనం వసతి ఏర్పాటు చేసి, వారితో గడపడం ఆనందంగా ఉందన్నారు. దివ్యాంగుల పట్ల వివక్ష చూపకుండా వారిని ప్రేమతో ఆదరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయుడు సురేష్ పిల్లలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో టిడిపి నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలోని పోతబోలులో మాజీ సర్పంచ్, టిడిపి మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్‌ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో పట్టణ పురప్రముఖులు హాజరయ్యారు. కులమతాలకు అతీతంగా తరలివచ్చి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా హర్షం వ్యక్తం చేశారు. ముస్లిం మత పెద్దలచే ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్ష విరమించారు. టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎ.మస్తాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.రఫీ, రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు, ఎస్‌సిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరిబాబు సుధాకర్, రాటకొండ మధుబాబు, విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు, బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-ములకలచెరువు

మహిళలకు ఫలహారాలను అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

మండలంలోని కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం హెల్పింగ్ హాండ్స్ ఇస్లామిక్ ట్రస్ట్ సభ్యులు గర్భిణులు, బాలింతలకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. 70 మంది మహిళలకు 150 రూపాయల విలువచేసే ఫలహారాలను సర్పంచ్ రహమతుల్లా సమక్షంలో అందించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సులేమాన్ మహబూబ్ బాషా, మస్తాన్, చాంద్‌బాషా, సిద్ధిక్, ఆసిఫ్, చికెన్ రఫీ, యూనస్, ఆసుపత్రి సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాలమహానాడు యూత్ అధ్యక్షులుగా జీవన్‌రాజు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి మండలం మాల మహానాడు యువజన విభాగం అధ్యక్షునిగా నియమించినట్లు మాల మహానాడు వ్యవస్థాపకులు డాక్టర్ యమల సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు జీవన్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడున్నర సంవత్సరం నుంచి దళితులపై దాడులు అక్రమ కేసులు హత్యలు మితిమీరిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై చులకనభావం, చిన్నచూపు చూపే ప్రభుత్వాలపై అలుపెరిగిన పోరాటం చేస్తానని హెచ్చరించారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పజెప్పిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు వ్యవస్థాపకులు డాక్టర్ యమాల సుదర్శన్, గుండా మనోహర్, రమేష్‌బాబు, చంద్రయ్య, మల్లెల మోహన, రాము, శేఖర పాల్గొన్నారు.

62 మంది గర్భిణులకు రక్త పరీక్షలు

ప్రజాశక్తి-నందలూరు

ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 62 మంది గర్భిణులకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ సృజన తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ గర్భిణులకు బిపి, రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. 20 మంది గర్భిణులను హైరిస్క్ కేసులుగా గుర్తించి ఒక్కొక్కరిని ట్యాగ్ చేయడం జరిగిందన్నారు. గర్భిణులుగా ఉన్న సమయంలో గుర్రపు వాతము, మధుమేహం, థైరాయిడ్, గుండె జబ్బులు ఉన్న వారిని పరీక్షించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ప్రతి నెల 9, 10 తేదీలలో జరిగే కార్యక్రమాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ హిమశంకరి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. **కలకడ :** మండలం లోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు ఎం.వి.కిషోర్ కుమార్ రెడ్డి. పి.జవహర్ బాబు ఆధ్వర్యంలో పిఎంఎస్ఎంఎ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం గర్భిణులకు ఒక వరము లాంటిదని అన్నారు.గర్భిణులు నమోదు మొదలుకొని సక్రమమైన పద్ధతులలో వైద్య పరీక్షలు తీసుకోవడం వలన మాతృ శిశు మరణాలను అరికట్టవచ్చునని అన్నారు. గర్భిణులకు సకాలంలో టీకాలు, రక్త పరీక్షలు చేసుకొనుటవలన వారి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జి.జయరామయ్య, ఎంపిహెచ్ఇఒ, పిహెచ్ఎన్ సుబ్బరత్నమ్మ, సూపర్వైజర్ ముజీబ్ భాష, రెడ్డమ్మ, స్టాఫ్ నర్స్ భారతమ్మ, ల్యాబ్ టెక్నీషియన్. జమీల్అహ్మద్, గణాంక అధికారి షేక్ఇస్మాయిల్. ఫార్మసిస్ట్ షరీఫ్ బాషా, గోపికృష్ణ, రాజసులోచన, కనకమ్మ, అశ్విని, ఆరోగ్య కార్యకర్తలు శ్రీలక్ష్మి, వరలక్ష్మి, వాణి, ఎఫ్ఎన్ఒ అలివేలు మంగబాయి పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సృజన

పోలీసులూ.. పట్టించుకోరూ..!

- గుట్టుగా గుట్కా విక్రయాలు
- విచ్చలవిడిగా కర్ణాటక మద్యం అమ్మకాలు
- నడిరోడ్డుపై నాటు సారా లభ్యం
- నిద్రమత్తులో పోలీస్ యంత్రాంగం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

దుకాణంలో అమ్ముతున్న గుట్కా

మండలంలో విచ్చలవిడిగా నిషేదిక వస్తువులు అమ్మకాలు జరుగుతున్నా.. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నా.. ఏ ఒక్క పోలీసు పట్టించుకోవడం లేదు. కర్ణాటక మద్యం, నాటుసారా, గుట్కా, విమల్, హాన్స్ తదితర నిషేదిక వస్తువులతో పాటు బాల, బాలికలు ద్విచక్రవాహనాలపై కేరింతలు కొడుతున్నా, పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నా పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని విఠలం, వాల్మీకిపురం, చింతపర్తి, మేకలవారిపల్లి తదితర గ్రామాల్లో అక్రమంగా నాటుసారా విక్రయాలు జరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో విఠలం గ్రామంలో కూలి పని చేస్తున్న కర్ణాటక రాష్ట్రంకు చెందిన ఓ వ్యక్తి సైతం మృతి చెందిన సంఘటన ఉందని స్థానికులు వాపోయారు.

గుట్టుగా గుట్కా వ్యాపారం : మండలంలో గుట్టు చప్పుడు కాకుండా గుట్కా వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. నిషేధిత గుట్కాలను అనుమానం రాకుండా నిత్యావసర వాహనాల్లో రవాణా చేస్తున్నారు. చాపకింద నీరులా వ్యాపారం పాకుతున్నా, ప్రజా రోగ్యాన్ని సొమ్ము చేసుకుంటున్నా అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమవుతుందని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని బజారువీధిలో ఓ చిల్లర దుకాణంలో గుట్కా వ్యాపారానికి అడ్డాగా ఉన్నా పోలీసులు మామూళ్లు తీసుకొని మౌనంగా ఉన్నారని సర్వత్రా విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

ద్విచక్ర వాహనంపై వెళుతున్న నలుగురు యువకులు

విచ్చలవిడిగా అక్రమ మద్యం విక్రయాలు : పేదల బతుకులను కర్ణాటక మద్యం, సారా రక్కసి కాటేస్తోంది. జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నాటుసారా ఏరులై పారుతోంది. పట్టణంలో అత్యధికంగా కర్ణాటక మద్యం విక్రయాలు, మండలంలో నాటుసారా తయారీ, విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కూలి పనులు చేసుకునే వారే ఈ సారాకు ఎక్కువగా బలవుతున్నారు. తక్కువ ధరకు వస్తుందనే ఆశతో దీనికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఎస్ఇబి పోలీసులు తూతూమంత్రంగా దాడులు నిర్వహిస్తుండడం, సివిల్ పోలీసులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

ద్విచక్రవాహనాలపై మైనర్ల హల్‌చల్ : ద్విచక్రవాహనాలపై మైనర్ బాలబాలికలు ద్విచక్ర వాహనంపై ఏకంగా నలుగురిని ఎక్కించుకొని కేరింతలు కొడుతూ ఎదుటి వారిని ప్రమాదాలకు గురి చేస్తున్నారు. వారిని పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదనే చెప్పాలి.

నిత్యం ట్రాఫిక్ సమస్య : పట్టణంలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎల్ఆర్ వీధిలోని ఓ హోటల్ ఎదుట వాహనాలు ఇష్టానుసారంగా పెడుతుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. జాతీయ రహదారి కావడంతో 108 వాహనాలు నిత్యం ఈ రోడ్డు మార్గంలో వెళ్తుంటాయి. ఈ రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ద్విచక్రవాహనాలను ఇష్టానుసారంగా పెట్టేస్తుండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన పోలీసు అధికారులు దృష్టి పెట్టి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలి.

వైసిపిని ఆదరించండి : ఎంపిపి

ప్రజాశక్తి-నందలూరు

ప్రతి కుటుంబం వైసిపి ప్రభుత్వం ద్వారా ఏదో ఒక లబ్ధి పొందారని, వారంతా వచ్చే ఎన్నికల్లో తమ ఓట్లతో వైస్ జగన్ మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాలని నందలూరు ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని నారాయణరాజుపేట. నాగిరెడ్డిపల్లిలో నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఎంపిపి మాట్లాడుతూ ఇంటిలో చిన్న పిల్లల అమ్మ ఒడి పథకం దగ్గర నుండి పెద్దల వృద్ధాప్య పెన్షన్‌ల వరకు లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన విషయాలను ఈ సందర్భంగా గుర్తు చేసారు. జగన్ స్టిక్కర్లను ఇండ్లకు, వారి సెల్‌ఫోన్లకు వారి అనుమతి తీసుకొని అతికించారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీ నరసయ్య, సర్పంచ్ జంబు సూర్యనారాయణ, మండల కో-ఆప్షన్ సభ్యుడు కలీం, వైసిపి నాయకులు గడికోట వెంకట సుబ్బారెడ్డి, నడివీధి సుధాకర్, చలపతి నరసింహ శెట్టి, తుమ్మల శ్రీధర్ గౌడ్, హెచ్.డి ప్రసాద్, గృహ రథసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** పట్టణంలోని 14వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి నవ రత్నాలు గురించి తెలుపుతున్నామని జిల్లా వర్ఫ్‌బోర్డు చైర్మన్ ఎస్ఎ. కరీముల్లా అన్నారు. వైసిపి పాలనలో అందుతున్న పథకాలను వివరిస్తు స్టికర్లు అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు నేరుగా అందుతాయన్నారు. సిఎం జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లో చెప్పిన ప్రతి హామీని అమలు చేశారని అన్నారు. ముఖ్యమంత్రికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని టిడిపి నిరసన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మోటార్లకు మీటర్లు పెట్టి రైతు మెడకు ఉరితాళ్లు బిగించి, రూ.57 వేల కోట్ల ఛార్జీల భారాలు మోపిన సిఎం జగన్‌ను ఎందుకు నమ్మాలని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు ప్రశ్నించారు. సోమవారం ఎపి ఎస్‌పిడిసిఎల్ విద్యుత్‌శాఖ సబ్ స్టేషన్ ఎదుట టిడిపి నాయకులు, కార్యకర్తలుతో కలిసి విద్యుత్ ఛార్జీల భారంపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉండే జెన్‌కో, సిజిఎస్‌లలో ఒక యూనిట్ విద్యుత్ సరాసరి రూ.5కే వస్తుంటే ఈ ప్రభుత్వ సంస్థలలో విద్యుత్ ఉత్పత్తి చేయకుండా నిలిపివేసి కమిషన్ల కోసం ఒక యూనిట్ సరాసరి రూ.9 లకు బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ ఛార్జీలు పెరిగాయని అన్నారు. పాత ధరలనే కొనసాగించాలని కోరుతూ విద్యుత్ శాఖ డిఇకి వినతిపత్రం సమర్పించారు. **వీరబల్లి :** స్థానిక మండల పరిధిలోని సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జి మాజీ సర్పంచ్ కొల్లి వెంకటరమణ నాయుడు, నాయకులు రెడ్డప్పరెడ్డి, భాస్కర్‌రాజు, సురేష్‌కుమార్, నాగసుబ్బమ్మ, వర్ల ఆంజనేయులు, సురేంద్ర, పవన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** టిడిపి మండల అధ్యక్షులు పుత్ర వెంకటరమణ, రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి మునిరత్నం, రెడ్డప్ప రెడ్డి, మల్లికార్జున, రాజన్న నిరసనను వ్యక్తం చేస్తూ విద్యుత్‌శాఖ ఎఇ వసంత రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో లక్ష్మన్న, మల్లప్ప, శ్రీపతి, సర్పంచ్ రెడ్డప్ప, మురళీమోహన్, రమణ, కృష్ణమూర్తి, చంద్రాయుడు, శంకర, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. **నందలూరు :** పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని టిడిపి మండల అధ్యక్షుడు జంగంశెట్టి వెంకటసుబ్బయ్య, మండల క్లస్టర్ ఇంచార్జి పసుపులేటి ప్రవీణ్ డిమాండ్ చేశారు. మండలంలోని ఆల్విన్ ఫ్యాక్టరీ సమీపంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, టిడిపి నాయకులు గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, నారపు శెట్టి శివ, కానకుర్తి వెంకటయ్య, చామంచి పెంచలయ్య, తాటి సుబ్బరాయుడు, జ్యోతి శివ, రాము, గంగనపల్లి శ్రీనివాసులు, షర్మిల, గుండు సురేష్, పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** పట్టణంలోని సబ్ స్టేషన్ ఎదుట టిడిపి మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీలు పెంచడంపై టిడిపి నాయకులతో కలిసి నిరసన తెలిపారు. నిరసనలో టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు కుడుము శ్రీనివాసులు, టిడిపి నాయకులు గెంజి మోహన, మస్తాన్,

రాజంపేట : విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న టిడిపి నాయకులు

సుకుమార్, శిల్ప అంజి, కార్యకర్తలు పాల్గొన్నారు. **రాయచోటి :** నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్ వలీ అధ్యక్షతన విద్యుత్ ఛార్జీలపై పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టే చలపతి, సర్పంచ్ వాసు, రాష్ట్ర మైనారిటీ సెల్ మెంబర్ హుస్సేన్, పాత రాయచోటి సాయి, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంటరీ కార్యదర్శి, రాయచోటి మైనార్టీ ప్రెసిడెంట్ అతావుల్లా,గంగాధర్, మల్ రెడ్డి,కొండారెడ్డి, రవి, హాజీ,శివారెడ్డి, జావీద్, ఖాదర్‌బాషా పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** విద్యుత్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ పట్టణంలోని ఎస్టేట్‌లోని కరెంట్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ చార్జీలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దొమ్మలపాటి యశస్విరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** వైసిపి ప్రభుత్వంతో మన రాష్ట్రానికి పట్టిన ఖర్మను త్వరలో వదిలించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడ ప్రభాకర్‌రెడ్డి, కమల్ భాష మగ్గుబోల్, అక్బర్, అలీబాషా, లలిత చెనక్కాయల భాష, రవి, శ్రీనివాసులు, రాజేష్ మౌలాలి, విజయమోహన్ రెడ్డి సయ్యద్ చాంద్ బాషా, రిజ్వాన్ పాల్గొన్నారు. **ములకలచెరువు :** ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని టిడిపి మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదాములను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి మాసాపేటలోని మార్కెట్ యార్డులో ఇవిఎంలు నిల్వ ఉంచడానికి గోదాములను కలెక్టర్ గిరీషా పిఎస్ సోమవారం పరిశీలించారు. అందులో భాగంగా అక్కడ 4 గోదాములను పరిశీలించి ఏవైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని డిఆర్ఒ, తహశీల్దార్‌ను ఆదేశించారు. ఆయన వెంట డిఆర్ఒ సత్యనారాయణ, ఆర్‌డిఒ రంగస్వామి, తహశీల్దార్ ప్రేమంత్‌కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

15న రాజంపేటలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి -రాయచోటి

రాజంపేట అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 15న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ స్పందన హాల్లో మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళాలో బహుళ జాతి 80 కంపెనీలు పాల్గొనున్నాయని తెలిపారు. జాబ్ మేళాలో విప్రో, గూగుల్, ఫ్లిప్ కార్ట్, హెటేరో డ్రగ్స్, జస్ట్ డయల్, అరోబిందో ఫార్మా, బైజూస్, కియా మోటార్స్, ముత్తూట్ ఫైనాన్స్, క్యూస్ కార్ప్ గ్రీన్ టెక్, మెడి అసిస్టెంట్, ఆల్స్క టెక్నాలజీస్, అపోలో ఫార్మసీ, ఐఎస్ ఓఎన్ సొల్యూషన్స్ లాంటి 80 బహుళ జాతీయ కంపెనీలు పాలొంటాయని చెప్పారు. జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, పి.జి చదివిన వారు ,18 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకి నెలకు రూ.12 వేల నుండి రూ.50 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు కచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు ఫొటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ జయరాజ్, స్కిల్ డేవలప్‌మెంట్ అధికారి హరికృష్ణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్/మదనపల్లె అర్బన్

తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో పలురువుకి ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట నుంచి తెలుగు ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, ఇంద్రజాలికుడు యూపీ రాయుడు, మదనపల్లె నుంచి సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.మునిగోపాలకృష్ణ హాజరయ్యారు. వారిని దుశ్యాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

పరిశీలకుల సమావేశానికి పర్వీన్‌తాజ్ హాజరు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఎపి టిడిపి అధ్యక్షులు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన టిడిపి నియోజకవర్గ పరిశీలకుల సమావేశానికి సూళ్లూరుపేట నియోజకవర్గం పరిశీలకులు, ఎస్.ఎం.పర్వీన్ తాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశీలకులుగా నియమించిన వారు ఆయా నియోజకవర్గాల్లో పార్టీ విజయానికి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగిందన్నారు. అధికార వైసిపిపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేయడానికి తన వంతుకృషి చేస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు వర్ల రామయ్య, రాయచోటికి చెందిన గాజులు ఖాదర్ బాషా పాల్గొన్నారని తెలిపారు.

పంచాయతీ సెక్రటరీకి వినతి పత్రాన్ని అందిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-కురబలకోట

అంగళ్ళు గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించి పని భారం తగ్గించాలని అంగల్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.టి.జి ప్రసాద్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఆధ్వకర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగళ్ళు గ్రామం రోజు రోజుకు విస్తరిస్తోందని, కుటుంబాలు, ప్రజల పెరుగుతున్నారు. పని భారం ఎక్కువ అవుతుందని, కార్మికులనును పెంచాలని డిమాండ్ చేసి గత వారం రోజులుగా పని నిలిపి వేశారన్నారు. అరుగురు మాత్రమే కార్మికులు ఉన్నారని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరుతున్నామని అన్నారు. కార్మికులకు మాస్కులు, చెప్పులు, కొబ్బరి నూనె,సబ్బులు సరఫరా చేయాలని కోరారు.

ఎంపిడిఒకు వినతి పత్రం సమర్పిస్తున్న ఎస్‌సికాలనీ వాసులు

సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని జాగువారిపల్లి సర్పంచ్ రఘురామయ్యపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఎంపిడిఒ ప్రకాశంకు ఎంపిటిసి వార్డు మెంబర్లు వినతి పత్రం సమర్పించారు. ఎంపిటిసి జి.శివమ్మ మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్ పంచాయతీలో మోటర్లు రిపేర్లు వచ్చిన వీధిలైట్లు వెలగకపోయినా ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకుముందు ఇదే పంచాయతీ సర్పంచ్ నిధుల దుర్వినియోగం చేశాడని జిల్లా అధికారులే చెక్ పవర్ రద్దు చేయడం జరిగిందని అన్నారు. అదే జిల్లా అధికారులే 24 గంటలు గడవకముందే అదే సర్పంచ్ కు చెక్ పవర్ ఇవ్వడంలో మతలబ్ ఏంటి అని వారు ప్రశ్నించారు. గత వారం రోజుల నుంచి ఎస్‌సి కాలనీలో మోటారు రిపేరు వచ్చినా ఏ అధికారి కానీ, ఏ రాజకీయ నాయకుడు కానీ తమ కాలనీ వైపు కన్నెత్తి చూడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండిపిఒను వివరణ కోరగా ఎస్‌సి కాలనీలో మోటారు రిపేరు వాస్తవమే నని, మరమ్మతులు చేయిస్తామన్నారు. ఏ అధికారికి గానీ, రాజకీయ నాయకులకు వత్తాసు పలకడం లేదని తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన చేస్తున్న విఆర్‌ఒలు

నల్లబ్యాడ్జీలతో విఆర్‌ఒల ఆందోళన

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల పిలుపు మేరకు సోమవారం రెవెన్యూ ఉద్యోగులు తాహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సిపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, చెల్లించాల్సిన డిఎలు మంజూరు చేయాలని, పిఆర్‌సి అమలు పరచాలని డిమాండ్ చేశారు. పిఒఎల్‌ఆర్ నిర్వహణ ఖర్చులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విఆర్‌ఒల సంఘం అధ్యక్షులు శ్రీరాములు ఆధ్వర్యంలో తాహశీల్దార్ కళావతికి వినతి పత్రం అందించారు.

చిరుధాన్యాల వినియోగం పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

చిరుధాన్యాల వినియోగం పెంచేలా సంబంధితాధికారులు కృషి చేయాలని కలెక్టర్ గిరీష పిలుపునిచ్చారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ డిఆర్‌ఎ, ఐసిడిఎ, వ్యవసాయ, కెవికె అనుబంధ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల అవగాహన మహోత్సవ కార్యక్రమానికి ప్రారంభించారు. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, అండు కొర్రలు, అరికెలు, వరిగలు, సామలు, తదితర ఉత్పత్తుల స్టాల్స్‌ను సందర్శించి, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లెట్ మహోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మిగతా జిల్లాలతో పోలిస్తే మిల్లెట్ లో ముందడుగు వేసేందుకు చాలా అవకాశాలున్నాయన్నారు. ప్రస్తుత యాంత్రిక జీవనంలో అనేక అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో చిరుధాన్యాలను వినియోగించాల్సిన అవసరం ఉందని సూచించారు. చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, వీటి ప్రాముఖ్యత గుర్తించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని చెప్పారు. చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అగ్రికల్చర్ జెడిని ఆదేశించారు. రైతులు జొన్న, సజ్జ, రాగులు, అరికెలు, పెసల్లు, ఉలువలు, కందుల తదితర పంటల సాగు పెంచేలా చూడాలన్నారు. ప్రతీఒక్కరూ చిరు దాన్యాలతో తినాలని, భవిష్యతరాలు శతశాతం చిరుధాన్యాలు తినేవిధంగా బాటలు వేయాలని కోరారు. చిరుధాన్యాల ఉత్పత్తి పెంచాలని, వ్యవసాయశాఖ సరైన మార్గదర్శత్వం ఇవ్వాలని సూచించారు. రైతులు మిల్లెట్ సాగు చేస్తే, ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. చిరుధాన్యాలను వినియోగించడం వల్ల అనేక జబ్బులకు దూరంగా ఉండవచ్చని చెప్పారు. చిరుధాన్యాలపై మీడియా ప్రతినిధులు ప్రత్యేక కథనాలు రాయాలని వారు కోరారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ, ఐసిడిఎస్ పీడీలు సత్యనారాయణ, ధనలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజు, కృషి విజ్ఞాన కేంద్రం, ఇతర శాఖల జిల్లా అధికారులు, డిఆర్‌డిఎ, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అసమర్థ పాలనతో అల్లాడుతున్న పేదలు : ఆర్ఆర్

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ అసమర్థపాలనతో పేద ప్రజలు అల్లాడుతున్నారని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సంబేపల్లె మండల పరిధిలోని యరబల్లె, అంబేద్కర్ నగర్, వడ్డేపల్లె, దళితవాడలు, సిఎం కొత్తపల్లె ,మల్లూరు వాండ్ల పల్లె, ఎర్ర దిన్నెల బిడికి, రెడ్డివారిపల్లె, మాదిగపల్లె, గౌనిపల్లెల్లో సోమవారం ఇదేమి ఖర్మ నిర్వహించారు. రెడ్డివారిపల్లెలో వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా, రైతు వ్యతిరేక కార్యక్రమాలు, అధిక ధరలు, భూ దందాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన మాయ మాటలతో పేదల బతుకులతో చెలగాటమాడడం సరైందని కాదన్నారు.జగన్మోహన్ రెడ్డిఅవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపనిచ్చారు. కార్యక్రమంలో నాగార్జున నాయుడు, వెంకటేశ్వర నాయుడు, మధుసూదన్‌రెడ్డి, బయ్యరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అలాం సాబ్, శంకర్, బాబురెడ్డి, ఖాదర్‌హుసేన్, రామంజనేయులు, ధనుంజయ, రాజన్న పాల్గొన్నారు.